

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 13 మార్చి 2026 పేజీలు 8


## ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలి

**అప్పుడే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుంది**

**రూ.10400 కోట్ల రూపాయలతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి విస్తరణ**

**రూ.320 కోట్ల తో నల్గొండ నుండి ధర్వేశిపురం రహదారి విస్తరణ**

**రోడ్లు, భవనాలు, సినీ ఆటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు .ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, మున్సిపల్ కాన్సిలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులపై అనేక బాధ్యతలు ఉన్నాయని, ప్రజలతో మమేకమై పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలను పొందుతారని అన్నారు. మున్సిపల్ పట్టణాలలో ప్రజలు అనేక సమస్యలతో ఉంటారని, వారి సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, తన వంతు సహకారం మున్సిపాలిటీల అభివృద్ధికి ఎల్లప్పుడు ఉంటుందని మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా విద్యతోనే మార్పు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకునేలా చూడాలని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పారిశుధ్యం పై దృష్టి సారించాలని, అలాగే బడ్జెట్ సమావేశాలు నిర్వహించి మున్సిపాలిటీలను సవ్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని , వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక రూపొందించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి పనిచేసి అభివృద్ధి, సంక్షేమాన్ని సాధించాలని కలిసికట్టుగా పనిచేస్తే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. వన్నుల వసూలు పై కూడా దృష్టి పెట్టాలన్నారు. అభివృద్ధితో పాటు, రోడ్డు భద్రత ,యువత మత్తుపదార్థాల బారిన పడకుండా ఉండడం, తదితర సామాజిక అంశాలపై కూడా దృష్టి సాధించాలని తెలిపారు. 10400 కోట్ల రూపాయలతో చేపట్టనున్న హైదరాబాద్- విజయవాడ జాతీయరహదారి విస్తరణ పనులకు టెండర్లు పిలవడం జరిగిందని ,320 కోట్ల రూపాయలతో నల్గొండ నుండి ధర్వేశిపురం వరకు రహదారి విస్తరణకు టెండర్లు పిలిచామని, మాల్- హైదరాబాద్ లైన్

## యాదగిరి లక్ష్మీనరసింహుని సేవలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ్మస్వామి పుణ్యక్షేత్రాన్ని గురువారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.రాష్ట్ర గవర్నర్ కు ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి గవర్నర్ కు పూల మొక్కలు బహుకరించి స్వాగతం పలికారు.తొలుత రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. వేద పండితులు, అర్చకులు వీరికిఆలయ మర్యాదలతో స్వాగతంపలికారు.ఆలయ కార్య నిర్వహణ అధికారి భావానీ శంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ ధ్వజ స్తంభం వద్ద మొక్కి స్వామి వారి అంతరాలయం లోఅర్చన పూజలు నిర్వహించారు. (మిగతావార్త 2వ పేజీలో)

## డీలర్లు గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**గృహ అవసరాలకు గ్యాస్ సిబ్బంది లేదు**

**ముస్లిం ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**

**కోదాడ లో షాదీఖానాకు రూ.3 కోట్లు, ఈద్గాకు రూ.2 కోట్ల తో పనులు జరుగుతున్నాయి**

**గ్యాస్ సమస్య పై అధికారులు గ్యాస్ కంపెనీ యజమానులతో సమావేశం: మంత్రి ఉత్తమ్**

**కోదాడ లో జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి పాల్గొన్న మంత్రి**



**కోదాడ, మేజర్ న్యూస్:**యుద్ధ ప్రభావంతో రాష్ట్రంలో గృహ అవసరాల గ్యాస్ కు ఇబ్బంది లేదని, కమర్షియల్ గ్యాస్ కి కొంత ఇబ్బంది ఉందని, దీని సాగా తీసుకొని గ్యాస్ డీలర్లు గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిభారీ నీటిపారుదల పౌరసంఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడలో మైనారిటీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎంఎ జబ్బర్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో మంత్రి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. గ్యాస్ టు ఎలాంటి ఇబ్బంది రాకుండా నేడు సివస్ తో పాటు గ్యాస్ కంపెనీల యజమానులతో సమీక్ష చేస్తామన్నారు.ముస్లిం ల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లౌకిక ప్రభుత్వం అన్నారు. కోదాడ లో ముస్లిం ల సంక్షేమానికి తాను తన సతీమణి ఎమ్మెల్యే పద్మావతి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ముస్లింల షాది ఖానా కు 3 కోట్లు, ఈద్గాకు 2 కోట్లు మంజూరు చేశామని త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. ముస్లిం లు చదువు కొని అభివృద్ధి చెందాలన్నారు. ముస్లిం యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. జబ్బార్ తనకు మంచి మిత్రుడని, జబ్బార్ పేదలకు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ ఈద్ ముబారక్ తెలిపారు. ఈ కార్యకమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, మాజీ సర్పంచ్లు ఎర్నేని బాబు,పారా సీతయ్య, అల్తాఫ్ హుస్సేన్, చింతల పాటి శ్రీనివాస్, ఈదుల కృష్ణయ్య, బాగ్దాద్, బాజన్, కౌన్సిలర్ లు షాబుద్ధిన్,షఫీ, మెనార్టీ నాయకులు యజాజ్,మహిమూద్, జానీ, షమ్మీ,అలీ భాయ్, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, సుందరి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సూర్య నారాయణ, తహసీల్దార్ వాజిద్ అలీ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ శంకర్ నాయక్, కమిషనర్ రమాదేవి, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ఉన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక విజయవంతంగా పూర్తి చేయాలి





**ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల, భువనగిరి ఎమ్మెల్యే ది కుంభం, జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి**

**సర్పంచులకు, వార్డు మెంబర్లకు చైర్ పర్సన్ లకు శిక్షణ కార్యక్రమం**

**భువనగిరి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:**
ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పై పూర్తి అవగాహన చేసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు గ్రామాలలో, వార్డులలో అందించి జిల్లాను అభివృద్ధిలో ముందు ఉంచాల్సిన బాధ్యత సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, చైర్ పర్సన్ లపై ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భువనగిరి పట్టణంలోని వి- కన్వెన్షన్, న్యూ వివేరా లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, సర్పంచులకు, చైర్ పర్సన్ లకు ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతుందని , సర్పంచులు, వార్డు మెంబర్లు, చైర్ పర్సన్ లు గ్రామాలలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను అర్హులైన ప్రతిపేదవారికి అమలు చేసేలా చూడాలన్నారు. గత రెండు సంవత్సరాల వ్యవధిలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు ,200 యూనిట్లు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని గ్రామాలను అందంగా తీర్చిదిద్దే విధంగా పనులు చేపట్టాలన్నారు. అవసరమైన నీరును ఆలేరు నియోజకవర్గంలో అన్ని చెరువులు నింపడం జరిగిందన్నారు. రాబోవు కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి గ్రామాలలో, పట్టణాలలో నీటి ఎద్దడి లేకుండా సమస్యలు పరిష్కరించాలన్నారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చింతపండు నవీన్ మాట్లాడుతూ. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యశరణ ప్రణాళికను నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు సర్పంచులు అవగాహన కలిగి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని, ఐదు సంవత్సరాల పాలనకు మంచి సహకారం ప్రజలకు అందించాలన్నారు. ప్రజలు మెచ్చేలా అభివృద్ధి పనులు గ్రామాలలో, పట్టణాలలో చేపట్టాలున్నారు.భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సర్పంచులు వార్డు మెంబర్లు ప్రజలకు ఏ సమస్య ఉందో తెలుసుకుని వారికి అవసరమైన సాగునీరు,

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పారిశుధ్యం, వీధి దీపాలు ,ఇతర అభివృద్ధి పనులను గ్రామాలలో చేపట్టాలన్నారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అవుతున్నందున 5 ఏళ్ల పాలన సజావుగా నిర్వహించి ప్రజలకు మెచ్చి నచ్చి నట్టుగా సేవలు అందించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులు అర్హులైన ప్రతి పేదవారికి అందించే బాధ్యత గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లు, చైర్ పర్సన్ లదేనని అన్నారుపంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం, పరిశుభ్రత పాటించినట్లయితే గ్రామాలు చాలా అందంగా తీర్చిదిద్దబడతాయి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా 10 ప్రధాన అంశాలను గ్రామాలలో, వార్డులలో సమస్యలు తీర్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న ఫైల్స్ క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. నీటి ఎద్దడి లేకుండా ఎండలు దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికలు వేసుకొని మీ మీ గ్రామాలలో సమస్యలు పరిష్కరించాలన్నారుసెర్ప్ సి.ఈ. ఓ, పంచాయతీ రాజ్ కమీషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ప్రజా పాలన వచ్చినప్పటినుండి ఎన్నో అభివృద్ధిలు చేపట్టామన్నారు. తరతరాలుగా గుర్తుండే విధముగా అభివృద్ధి పనులు చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన వారికి ఒక స్ఫూర్తిని ఇవ్వడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పట్టుదలతో అభివృద్ధి పనులు చేపడితే ఎలా అయినా విజయం సాధించవచ్చున్నారు. దానికి సంబంధించిన ప్రణాళికలు వేసుకోవాలని, గ్రామాలలో వార్డులలో కానీ గెలుపొందిన వారు మార్పు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం నుండి 15వ ఫైనాన్స్ కమిషన్ ఫండ్ కూడా ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, అట్టి నిధులు గ్రామాలలో, కానీ పట్టణాల్లో కానీ దీనికి ఉపయోగిస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని ప్రణాళిక వేసుకొని నిధులువృధా చేయకుండా వినూత్నకార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాలలో నూతన అంగన్వాడీ, తదితర అవసరమైన భవనాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ..99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గురించి అవసరమైన అవగాహన అందించేందుకు నూతనవార్డు సర్పంచులు, వార్డ్ మెంబర్లు, చైర్ పర్సన్‌లు లకు ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలను , పట్టణాలను అందంగా తీర్చిదిద్దా లని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, లబ్దిదారుల ఎంపిక, ప్రభుత్వ పని తీరులో వచ్చిన మార్పుల గురించి తెలుసుకోవాలన్నారు.ప్రతి శాఖ సంబంధించి పని తీరు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో తెలుస్తుందని, ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు.ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లాలో ప్రమాద నివారణకు, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, గ్రామాలలో పట్టణాలలో రాష్ డ్రైవింగ్, వేరే హెల్మెట్,నో డ్రగ్స్ తదితర అంశాల గురించి ప్రజలకు ,ముఖ్యంగా ఎదుగుతున్న పిల్లలకు విధిగా అవగాహన కల్పించాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జడ్పీ సీఈవో శోభారాణి, అన్ని మండలాల చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు

# సర్పంచులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి:మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌:** సర్పంచులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలని రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏచూరి గార్డెన్స్ లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై గ్రామీణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభిం చారు.ఈ సందర్భంగా సర్పంచులతో మంత్రి మాట్లాడుతూ రానున్న 5 సంవ త్సరాల కాలంలో సర్పంచులు గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్నారు. గ్రామ పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటినిపరిష్కరించేందుకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డుసభ్యులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రత్యే కించి ఆపదలో ఉన్న వారిని గుర్తించి ఆదుకోవడం ద్వారా సర్పంచుల గౌరవం పెరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నదని, 200 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మిస్తున్నదని, నల్గొండ జిల్లాకేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల డిసెంబర్ 9న ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంతున్నామని, ఈ పాఠశాలలో అన్ని కుటుంబాల వారు ఒకేచోట చదివేం దుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే ధనవంతులతో పాటు పేదవారు కూడా సన్నబియ్యం తినేలా అర్హులైన వారందరికీ సన్నబియ్యమిస్తున్నామని, ఉచిత



బస్సు, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారికి ఉచిత విద్యుత్తు, యువత ్కు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు వస్తే మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో అభివృద్ధిపై దృష్టి సారించాలని, సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు వెళితే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సర్పంచులు అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు కావాలసూచించారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచుల పాత్ర ,బాధ్యతలు అలాగే వివిధ ప్రభుత్వ పథకాల పై ఆయా శాఖల అధికారులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్పంచ్ లకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ శంకర్ నాయక్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

# గృహ ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు: జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌: పశ్చిమాషియా యుద్ధ నేపథ్యంలో నల్గొండ జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ లకు ఎలాంటి కొరతలేదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ స్పష్టం చేశారు.గురువారం అయన తన చాంబర్లో జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు, పౌరసరఫరాల అధికారులతో ఎల్పిజి గ్యాస్ సరఫరాపై సమావేశం నిర్వహించారు.హెచ్ పి సీఎల్ ,ఐఓసీఎల్, బిపిసిఎల్ 3 ఎల్పిజి గ్యాస్ ఆయిల్ కంపెనీలు ఎల్ పి జి గ్యాస్ ను సరఫరా చేస్తున్నాయని, కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ గ్యాస్ పెట్రోలియం ఆదేశాల మేరకు గడిచిన 3రోజుల నుండి కమర్షియల్ గ్యాస్ సరఫరాలోమాత్రమే కొరత ఉందని ,అయితే గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరా లో ఏలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కమర్షియల్ ఏజెన్సీస్ కొన్నిచోట్ల గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ను వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి రాగా, జిల్లాలో అలాంటి వారిని 16 మందిని గుర్తించి వారిపై నిత్యావసరాల చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ను ఎవరైనా కమర్షియల్ గా వాడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరతలేనందున ప్రజలు ఆందోళనకు గురై అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని కోరారు. గ్యాస్ బుక్ చేసుకునేందుకు ఇదివరకు 21 రోజుల సమయం ఉండేదని, దానిని ఇటీవల 45 రోజులకు మార్చడం జరిగిందని, సీనియారిటీ ప్రకారం ఏజెన్సీలు గ్యాస్ ను సరఫరా చేయడం జరుగుతున్నదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్



సరిపోయినంతగా ఉందని కలెక్టర్ మరోసారి చెప్పారు. ప్రజలు మోసపూరిత మాటలు చెప్పే దళారీలు, గ్యాస్ ఏజెన్సీల మాటలు నమ్మవద్దని ఆయన తెలిపారు. ఎల్పిజి గ్యాస్ సర్ఫరాకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1442, లేదా వాట్సాప్ నంబర్ 6305951279 కు తెలియజేయాలని ఆయన కోరారు. గ్యాస్ బుకింగ్ కు సంబంధించి సర్వర్ సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై కూడా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ విషయమై సంబంధిత గ్యాస్ ఏజెన్సీ లతో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే సర్వర్ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ె ంవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశం, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు ఉన్నారు.

# యాదగిరి లక్ష్మీనరసింహుని సేవలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

(మొదటిపేజీ తరువాయి)



కార్య నిర్వాహణాధికా స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త స్వామి వారి ప్రసాదాన్ని గవర్నర్ కు అందచేశారు. అనంతరం అనుబంధ దేవాలయం శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో స్పటిక లింగానికి అభిషేకం చేసిన గవర్నర్ దంపతులు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)



విస్తరణ పనులు కూడా చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు,కౌన్సిలర్లు దృష్టి సారించాలన్నారు .జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకువెళ్ళేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు ప్రజల సమస్యలు తెలుస్తాయని, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో మమేకమై ప్రజలకు సౌకర్యాలు, సేవలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, తాను కూడా జిల్లాలో పర్యటించినప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని , అదేవిధంగా ప్రజావాణిశంలో సమస్యల కోసం ప్రజలు సమర్పించే సమస్యలపై కూడా దృష్టి సారిస్తాన్నారు. ఉగాదికి సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలని, వెంటనే మున్సిపల్ బడ్జెట్ సమావేశాలను ఏర్పాటు చేసి బడ్జెట్ అంచనాలపై చర్చించాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను షెడ్యూల్ ప్రకారం ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేటర్లకు,కౌన్సిలర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం సంతోషమని, నూతన ప్రజాప్రతినిధులు ప్రజల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన తీసుకుని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజల కోసం పనిచేయాలని, ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చారు.నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలను తెలుసుకొని అవగాహన పొందినప్పుడే క్షేత్రస్థాయిలో ప్రజలకు మంచి చేయగలుగుతారని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేసే పలు ప్రభుత్వ పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, వీడియోల ద్వారా మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు.పలువురు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన తమకు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికతో పాటు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం సంతోషంగా ఉందని, ఇది తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జే, శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపుకలెక్టర్,, నల్గొండ ఆర్ డి వై. అశోక్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఖాతా పాస్ బుక్ ప్రింటర్ ప్రారంభం



నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: నార్కట్ పల్లి మండలం నెమ్మాని గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కస్టమర్ సర్వీస్ ,పాయింట్ లో, ఖాతా పాస్ బుక్ ప్రింటర్ ని ప్రారంభించిన, ముఖ్యఅతిథిగా, గ్రామ సర్పంచ్ శ్రీ కర్నాటి వెంకన్న గౌడ్, మాజీ సర్పంచ్ కేమ పరమేశ్వరం ,టీజీబీ నార్కట్ పల్లి బ్యాంకు మేనేజర్ ప్రభాకర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత, ఖాతాదారులకు, సమ భవన సంఘం ఖాతాదారులకు,నేరుగా ఈ పాయింట్ వద్ద డబ్బులు చెల్లించి, , ఎలాంటి రుసుము లేకుండా, ప్రింట్ ఇవ్వ ఇవ్వబడును అని ఆయన అన్నారు . ఖాతాదారులు గమనించి మెరుగైన సదుపాయాన్ని వినియోగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు నిర్వాహకులు సి ఎస్ పి బూరలత, ఖాతాదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక



**చింతపల్లి, మేజర్ న్యూస్:** ఏప్రిల్ 1.2024 నుండి మార్చి 31 .2026 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక మార్చి 12 గురువారము మండల కేంద్రంలోని రైతువేదిక నందు నిర్వహించారు. అధికారులు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ



**రాజపేట,మేజర్ న్యూస్ :**రంజాన్ పండుగను పురస్కరించుకొని రాజపేట మండల కేంద్రంలో మరియు చల్లూరు గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో ముస్లిం సోదరులకు నిత్యవసర సరుకులతో కూడిన రంజాన్ తోఫా (కానుకలు) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, రాజపేట ఉప సర్పంచ్ కేదార్ గౌడ్, ఐరన్ నవీన్ కుమార్, డాక్టర్ చింతల రవి, ఉప సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు నవీన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



తుంగతుర్తి, మేజర్ న్యూస్ః తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా టీం సభ్యులు ఆధ్వర్యంలో గురువారం క్యాలెండర్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దేశా గానీ అశోక్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు రమేష్, తుంగతుర్తి నియోజకవర్గం సభ్యులు తడకమళ్ళ రవికుమార్, స్వర్గం మల్లయ్య, మాచర్ల అనీల్, రిటైర్ టీచర్ పురుషోత్తం , వెంకట నర్సు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాలను వినియోగించుకోవాలి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్. జీవీ . రమేష్ ఆయన అన్నారు, గురువారం నార్కెట్ పల్లి మండలంలోని గోపులాయిపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని తనిఖీ చేసి రమేష్ మాట్లాడుతూ పశువులకు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు గాలికుంటు వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని ఈ వైరస్ వలన పశువుల ఆరోగ్యం దెబ్బతిని పాల ఉత్పత్తి తగ్గి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్. ఆంబోతు రవి నాయక్ సిబ్బంది ఎండీ . రియాజుద్దీన్ ఎల్ ఎస్ ఏ అటెండర్ రియాజ్ గోపాల మిత్రులు చిరుమర్తివెంకన్న, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ ధర్నాకు తరలి రావాలి



**మునుగోడు, మేజర్ న్యూస్ః**ఉదయ సముద్రం కాలువలను పూర్తి చేసి మునుగోడు మండలం చెరువులను నింపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న రైతాంగ ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో తరలి రావాలని గుండ్లోరిగూడెం గ్రామ సర్పంచ్ జంగిలి సునీత సాంబయ్య పిలుపునిచ్చారు. గురువారం ధర్నాకు సంబంధించిన ఫ్లెక్సీనీ గుండ్లోరి గూడెం గ్రామంలో రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ కార్యక్ర మానికి రైతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్ :** గుర్రంపోడ్ మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన కామల్ల ప్రసాద్ అకాల మరణం చెందగా, గుర్రంపోడు మండలం కోప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న కామల్ల ప్రసాద్ కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రసాద్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ బ్యాచ్ మిత్రులు నిర్ణయించుకున్నారు.మొత్తం 60,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సేకరించారు.గురు వారం రోజున మిత్రుల బృందం బొల్లారం గ్రామంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సేకరించిన నగదును అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.. తమతో కలిసి చదువుకున్న ప్రసాద్ మరణం తమను తీవ్రంగా కలిచివేసిందని, వారి పిల్లల భవిష్యత్తు కోసం ఈ చిన్న సాయం చేశామని తెలిపారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్ష తేదీలు ఖరారు.

**తిరుమలగిరి మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా ఉదయం 8.30 గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.తిరుమలగిరి మండలంలో మొత్తం మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి ఐ. శాంతయ్య తెలిపారు. జెడ్పీ హైస్కూల్ తిరుమలగిరి కేంద్రంలో 240 మంది, ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కేంద్రంలో 210 మంది, కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కేంద్రంలో 191 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం 641 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అన్ని పరీక్షా కేంద్రాల సీఎస్, డీఓలు డి. శ్రీనివాస్, వి. శ్రహరి, జి. అబ్బయ్య, జి. కేశయ్య, ఆర్. వెంకట్ రెడ్డి, వై.సోమాచారి పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



**కనగల్ మేజర్ న్యూస్:** పశువుల్లో గాలికుంటి వ్యాధి నివారణకు ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా పశుసంవర్ధక శాఖ టీకాల కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా మండలంలోని జి ఎడవల్లి గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. సుమారుగా 200 పశువులకు టీకాలు వేసినట్లు డాక్టర్ బాబు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధిని నివారించుకునేటందుకు రైతులు టీకాలను పశువులకు తప్పనిసరి వేయించాలన్నారు. ఈ వ్యాధికి గురైన జంతువులు లాలాజలం, ముక్కు, పాదాల గాయాలనుంచి వచ్చే స్రావంతో మేత, పరిసరాల ఇతర జీవాలకు వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి సోకిన జీవాలకు 104నుంచి 106 డిగ్రీల వరకు జ్వరం ఉంటుందన్నారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, గోపాలమిత్ర జగత్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ఃపట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిం సోదర సోదరీమణులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా కిట్లు ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి రంజాన్ తోఫా కిట్లు ను గురువారం వారికి అందజేసి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి సోదరా భావం మరియు సేవాభావానికి ప్రతీక రంజాన్ పర్వదినం అని అన్నారు ముస్లిం సోదరులు అతి పవిత్రంగా 30 రోజులు ఉపవాసం ఉండి రంజాన్ పర్వదినాన్ని నియమ నిష్ఠతో జరుపుకుంటారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు అదేవిధంగా ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి తాహసిల్దార్ జగన్ మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## హోటళ్లు, వ్యాపార కేంద్రాలలో పౌరసరఫరాల అధికారులు తనిఖీ



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** పౌరసరఫరాల అధికారులు భువనగిరి పట్టణంలో పలు హోటల్లు, వ్యాపార కేంద్రాలలో పౌరసరఫరాల ఉప తహశీల్దార్లు నర్సింగ్ రావు సిబ్బంది తనిఖీలు నిర్వహించి, కమర్షియల్ సిలిండర్లకు బదులుగా వాడుతున్న (25) డొమెస్టిక్ సిలిండర్లను సీజ్ చేసినారు. రామన్నపేటలో పౌరసరఫరాల ఉప తహశీల్దారు బాలామణి హైదరాబాద్ విజిలెన్స్ అధికారులు వ్యాపార కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి (24) డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనపర్చుకున్నారు. మొత్తం 49 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు వ్యాపార కేంద్రాల్లో కేవలం కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాలని, డొమెస్టిక్ సిలిండర్లను వాడరాదని తెలియజేశారు ఈ తనిఖీలలో పౌరసరపర అధికారులు సిబ్బంది, పాల్గొనారు.

# కట్టంగూర్ మండలంలో కేంద్ర బృందం పర్యటన



**కట్టంగూర్, మేజర్ న్యూస్ః**జల సంరక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'జల సంచయ్ – జల భగీరథ' ఇంపాక్ట్ స్టడీలో భాగంగా గురువారం కట్టంగూర్ మండలంలో కేంద్ర బృందం పర్యటించింది. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన వివిధ నీటి నిల్వ పనులను ఈ బృందం క్షేత్రస్థాయిలో మూల్యాంకనం చేసింది.కేంద్ర బృంద సభ్యులు నవనీత్, రాచీగార్గ్, ప్రతీప్ కోర్ డే గారు కట్టంగూర్, కల్మేర, పరడ, ఈదులూర్ గ్రామాలలో పర్యటించి అమృత్ సరోవర్ ట్యాంక్ పెద్ద చెరువు, చెక్ డాం, ఫారం పాండ్ (వ్యవసాయ కుంట) చేపల చెరువు పనుల పరిశీలన చేశారు. అలాగే గృహాల వద్ద ఇంకుడు గుంతల వినియోగంపై ఆరా తీశారు. ఈ పనుల వల్ల కలిగిన ప్రయోజనాలను బృందం రైతులను అడిగి తెలుసుకుంది. ఎండకాలంలోనూ పొలాలు గ్రీనరీతో (పచ్చదనంతో) కళకళలాడటంపై బృందం హర్షం వ్యక్తం చేసింది.ఈదులూరులో రైతు రాములు తన ఫారం పాండ్‌ను చూపిస్తూ.. అందులో నిల్వ ఉన్న నీరు పత్తి వంటి పంటలకు జీవనాధారంగా మారిందని, నీటి ఎద్దడిని సమర్థవంతంగా అరికట్టవచ్చని బృందానికి వివరించారు. అలాగే ఇంకుడు గుంతల యజమానులు వాటి ఉపయోగాన్ని కేంద్ర బృంద సభ్యులకు వివరించారు.నల్గొండ–నకిరేకల్ క్లస్టర్ ఏపీడీ బి. నరసింహారావు నేతృత్వంలో ఈ పర్యటన సాగింది. వారి వెంట మండల ఏపీవో కడెం రామ్మోహన్, ఈసీ శ్రీధర్, క్లస్టర్ టీఏ రమణ, ప్లాంటేషన్ సూపర్వైజర్, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# 14 నుండి పదో తరగతి పరీక్షలు.. పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి ..



**కోదాడ,మేజర్ న్యూస్ః** కోదాడ పట్టణంలో ఈనెల 14 నుండి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు 11 సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. గురువారం పరీక్ష సెంటర్లో ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు.విద్యార్థులు ఎవరు ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లను అనుమతించడం లేదని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించామన్నారు. పట్టణంలో 1485 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. 130 మంది సిబ్బందితో, 11 సెంటర్లలో 22 మంది చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి సెంటర్‌కి పోలీస్‌బందోబస్తు ఉంటుందని,పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, అవసరమైన ఫర్నిచర్తో పాటు వైద్య సేవలను అందుబాటులో ఉంచుతున్నాం అన్నారు.

## గ్రామ పరిశుభ్రత మనందరి బాధ్యత



**కట్టంగూరు, మేజర్ న్యూస్ః** వ్యర్థాలను కేవలం పంచాయతీ కేటాయించిన డస్ట్ బిన్లలో,నిర్దేశిత ప్రాంతాల్లోనే వేయాలని, పారిశుధ్య నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి అని కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యా మల శేఖర్ స్పష్టం చేశారు.గురువారం మండలకేంద్రంలో 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' లో భాగంగా పర్యటించిన ఆమె,మటన్, చికెన్,కిరాణా దుకాణాల నిర్వాహకులు వ్యర్థాలను సర్వీస్ రోడ్డు వెంట లేదా బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల తీవ్ర దుర్వాసన వస్తోందనిసర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ యంత్రాంగం పారిశుధ్యంపై నిరంతరం దృష్టి సారిస్తోందని, సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలి పారు. పారిశుధ్య నిబంధనలు ఉల్లంఘించేవారిపై కఠినంగావ్యవహరిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్, వార్డు సభ్యులు ఏనుగు సైదులు, కళ్లెం నాగేశ్వరరావు, చిక్కుల శివని లింగుస్వామి, పంచాయతీ సిబ్బంది అయితగోని వెంకన్న, అయితగొని రాములు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్‌కు సన్మానం



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడమునిసిపాల్టీలోని 45వ వార్డు షాబునగర్ లో ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక మున్సిపల్ కార్యక్రమంలో భాగంగా గురువారం వార్డులలో పర్యటిస్తున్న మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా– బాలు దంపతులను బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ కుటుంబం,వార్డుసభ్యులతో కలిసి శాలువాకప్పిసన్మానించారు. ఈ కార్యక్రమంలో 45వ వార్డ్ కౌన్సిలర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, సామాజిక వేత్త పోలా యాదయ్య,ఆవుదారపు మురళి ముదిరాజ్, ఉబ్బపల్లి కాశయ్య, , బంటు విజయలక్ష్మి –వెంకటేశ్వర్లు ముదిరాజ్, నక్క పద్మ, ఖాజా, పోలా హైమావతి, దోనేటి ఆశోక్, కోలా రాంబాబు ముదిరాజ్, బంటు హన్మంత్, బంటు మేఘన, తదితరులు పాల్గొన్నారు.

# దేవుని గుడులను తొలగించకుండా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసుకోవాలి



అడ్డగూడూరు, మేజర్ న్యూస్ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని డి రేపాక గ్రామానికి చెందిన యాదవ కులదైవం అయినటువంటి గంగ దేవమ్మ, గుడి గ్రామంలోని సర్వే నెంబర్ 165 లో సుమారు 185 ఎకరాల భూమిని పారిశ్రామిక అవసరాల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాట్లకు స్వీకరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఈ సందర్భంగా మీ మేము ప్రభుత్వ దృష్టికి ఒక ముఖ్యమైన విషయాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాం స్వీకరిస్తున భూమిలో పూర్వికుల కాలం నుండి మేము అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే మా కుల దైవ దేవతలు గంగాదేవి, లింగమంతుల స్వామి, కోటప్ప గుడి కలవు ఈ గుడులు పూర్తిగా రాతి గుట్ట మీద కొలువై ఉన్నవి ఈ గుట్ట ప్రాంతంలో మాకు తరతరాలుగా అధ్యాత్మిక మరియు సాంస్కృతిక అనుబంధం ఉంది ప్రధానంగా మేము విన్నవించే అంశాలు నిర్మాణము అనుకూలత సదర్ గంగాదేవి గుడి ఉన్న ప్రాంతం అంతా పూర్తిగా రాతిగుట్టతో కూడి ఉన్నది ఈ ప్రదేశం పారిశ్రామిక భవనాల నిర్మాణానికి లేదా ఇతర పరిశ్రమలకు ఏర్పాటు సాంకేతికంగా అనుకూల మైనది కాదు దీనిని చదును చేయడం వల్ల ప్రభుత్వానికి వృధా ఖర్చు కావడమే తప్ప పారిశ్రామికంగా పెద్ద ప్రయోజనం ఉండదు. యాదవుల మనోభావాలు గౌరవం ఇది మా కులదైవం కావడంతో వేలాదిమంది ప్రజల సెంట్మెంటుతో ముడిపడి ఉంది. కావున మా చిన్న విన్నపం పారిశ్రామిక అవసరాలకు ఏమాత్రం ఉపయోగపడని ఈ రాతి గుట్ట ప్రదేశాన్ని గంగాదేవి గుట్ట చుట్టూ భూ సేకరణ వెంటనే మినహాయింపు ఇవ్వాలని యాదవ సంఘం నుండి కోరుచున్నాం. ఎమ్మార్వో శేషగిరిరావు కి గుట్టపై ఉన్న గుడులను ఎమ్మార్వో కు చూపించడం జరిగింది. ఎమ్మార్వో గుట్టపై ఉన్న దేవుని గుడులను పరిశీలించి పై అధికారులకు తెలియజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు గొలుసుల ముత్తయ్య, ముక్కామల లింగయ్య, పెద్ద గొల్ల, గొలుసుల నరసింహ, ముక్కామల సైదులు, నరేష్ సారి గొల్ల, ముక్కామల శ్యాంసుందర్, యాదమల్లు, ఉపేందర్, రామ నరసయ్య, నవీన్, గణేష్, పురుషోత్తం నాగరాజు, కొమురమల్లు, నరేష్, యాదగిరి, మల్లయ్య మల్లేష్, గంగయ్య పాల్గొన్నారు.

## ఆలయంలో నిత్యారాధనలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః** యాదగిరి పుణ్యక్షేత్రంలో గురువారం పంచనారసింహులను ఆరాధిస్తూ చేపట్టిన నిత్య పూజలు ఆలయ ఆచారంగా కొనసాగాయి. వేకువ జామున సుప్రభాతం చేపట్టిన పూజారులు గర్భాలయ ద్వారాలను తెరచి మూలవరులను హారతినిచ్చి కొలిచారు. పాలతో నిజాభిషేకం నిర్వహించాక, తులసి పత్రాలతో అర్చన చేపట్టారు. మహా ముఖమండపంలో అష్టో త్తరం, సువర్ణ పుష్పార్చన క్రతువులు కొనసాగించారు. ఉగ్ర నరహరిని శాంతింప జేసేందుకు శ్రీ సుదర్శన నా రసింహ హోమం నిర్వహించారు. లోక కళ్యాణార్థమై శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ఆలయ ఆచారంగా చేపట్టారు. గజవాహనంపై సేవా పర్వాన్ని నిర్వహించారు. సాయంత్రం అలంకార జోడు సేవలు మంగళ వాయిద్యాలు, మంత్ర పటణాలతో మాడవీధులలో ఊరేగించారు. రాత్రి గర్భాలయంలోని స్వయంభూలను కొలుస్తూ ప్రత్యేక ఆరాధన జరిపారు. దర్బారు సేవోత్సవంలో నిత్య ఆదాయం వెల్లడించారు.

## పశుసంవర్ధక శాఖ జెడి ఆకస్మిక తనిఖీ



**చిట్యాల,మేజర్ న్యూస్ః**చిట్యాలలో జరుగుతున్న ఉచిత గాలికుంటు నిరోధక టీకాల కార్యక్రమాన్ని పశుసంవర్ధకశాఖ జేడీడా.జీ.వీ.రమేష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సినేషన్ రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పాడి రైతులు తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు డా. అభినవ్, డా. అమరేందర్, శ్రీనివాస్, మల్లారెడ్డి, సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సంత బహిరంగ వేలంను సద్వినియోగం చేసుకోవాలి



**మునుగోడు, మేజర్ న్యూస్:** పశువుల, కూరగాయల సంత బహిరంగ వేలంను గుత్తేదారులు సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలో 2026-2027 సంవత్సరానికి సంబంధించిన పశువుల సంత ,ప్రతి గురువారం నిర్వహించే కూరగాయల సంత హక్కులను బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు తెలిపారు.ఈ నెల 17 మంగళవారం ఉదయం 10:30 గంటలకు మునుగోడు గ్రామపంచాయతీ కార్యా లయంలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.వేలంలో పాల్గొనదలచిన వారు ఈ నెల 16 సోమవారం సాయంత్రం 5:00 గంటల లోపు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పశువుల సంతకు రూ.80,000, కూరగాయల సంతకు రూ.40,000 చెల్లించి, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ మునుగోడు పేరుపై తీసుకుని కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.2026--27 సంవత్సరానికి సంబంధించిన పశువుల తైబజార్ సంత చార్జీల వసూలు హక్కులను 01-04-2026 నుంచి 31-03-2027 వరకు వేలం ద్వారా కేటాయించనున్నట్లు తెలిపారు.వేలానికి సంబంధించిన ఇతర వివరాల కోసం మునుగోడు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

# ప్రజాపాలనలో పల్లెల్లో ప్రగతి పరుగులు

## చింతపల్లి మండలానికి 36 మహిళా సమాఖ్య సంఘ భవనాలు. నేనావత్ బాలు నాయక్



చింతపల్లి, మేజర్ న్యూస్: చింతపల్లి మండలంలోని దేన్య తండా, బోత్య తండా, బాలాజీ తండా, చింతపల్లి, ధైర్యపురి తండాలో ఎన్.ఆర్.ఇ జిఎస్ నిధులతో 10.00 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్. బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. నెల్వలపల్లి గ్రామం నుండి మల్లపురాజుపల్లి వరకు 4కోట్ల 75లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం గొడ్డటి .మల్లమ్మ రాములు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి, ఇంటి యాజమానికి శుభాకాంక్షలు తెలియజేసారు.మండలంలోని బాలాజీ తండా, చింతపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.చింతపల్లి మండల పరిధిలోని శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత దేవాలయాన్ని దర్శించుకోవడం జరిగింది.కర్మేడ్ గ్రామ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ గణపతి, సురమంబ, కంటమహేశ్వర, రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాలలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడే విధంగా అబివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత బలపడాలని ఆయన అన్నారు.గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ఈ భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రాకపోకలు కల్పించేందుకు బీటి మరియు రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.పేదోడి గుండెల్లో సంతోషం నింపుతాం.ఇందిరమ్మ ఆశయాలతో నడుస్తున్న ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బ్రతకాలనే లక్ష్యంతో,రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 4.5 లక్షల ఇళ్లను నిర్మిస్తున్నాం.ఇది కేవలం ఇళ్ల నిర్మాణం కాదు..పేదవాడి సొంతింటి కల సాకారం.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్ల జోలికొస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతాం



**ఆలేరు,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల ఇండ్ల జోలికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెడతామని బీజేపీ ఆలేరు మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి,పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ లు హెచ్చరించారు. గురువారం ఆలేరు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యా ఎట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగిస్తోందని విమర్శించారు.అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా పేద ప్రజల సమస్యలను పరిష్కరించకుండా వారినే లక్ష్యంగా చేసుకుని చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు.మూసి సుందరీకరణ,హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చి వారిని రోడ్డుపై పడేశారని,ఇప్పుడు నిషేధిత జాబితా (పి.ఓ.టి) పేరుతో మరలా పేద ప్రజల ఇండ్లపై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిషేధిత ఇండ్ల జాబితా విషయాన్ని ప్రజలకు స్పష్టంగా చెప్పకుండా బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలపై చీకటి ఒప్పందాలంటూ అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎద్దేవా చేశారు.జిల్లా కార్యదర్శి కామటికారి కృష్ణ,అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు సరైన బిల్లులు రాక పనులు మధ్యలోనే నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఇండ్ల జోలికి వస్తే బీజేపీ పార్టీ పేదలకు అండగా నిలబడి ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు.ఇండ్ల నిషేధిత జాబితాను విడుదల చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,ఆ విషయాన్ని దాచిపెట్టి స్థానిక ఎమ్మెల్యే బీజేపీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఇలాంటి ఆరోపణలకు భయపడేది లేదని,పేదల ఇండ్లపై చర్యలు తీసుకుంటే గ్రామాల్లో ప్రజలతో కలిసి ఎమ్మెల్యేను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు వడ్డేమాన్ నరేందర్, ప్రధాన కార్యదర్శి సుంకరి సృజన్, జిల్లా నాయకులు తునికి దశరథ, మండల కార్యదర్శి బైరి మహేందర్, వడ్డేపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో భారీ చేరికలు



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:**

నార్కట్ పల్లి మండల కేంద్రంలో నకిరేకల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చెరుకుపల్లి రామలింగం ఆధ్వర్యంలో వారి చేరికలు జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీలో భారీ చేరికలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన కొణిదల అనిల్ కుమార్, కొణిదల యశ్వంత్, కొణిదల గోపి, కొణిదల యుగంధర్ మరో 10 కుటుంబాలు కలిసి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షిస్తున్నాయి జనసేన పార్టీలో చేరడం జరిగింది. నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకుపల్లి రామలింగం వారికి కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో నకరికల్లు నియోజకవర్గం మరియు తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీలో ఇంకా పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని ప్రతి దళిత బహుజన నిరుపేద కుటుంబాలు జనసేన పార్టీలోకి ముఖ్యంగా యువకులు రావాలని ఆయన పిలుపునియ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి మండల అధ్యక్షులు శివకుమార్, మండల యూత్ వింగ్ అధ్యక్షులు గొలుసుల హరీష్ యాదవ్, అశోక్ యాదవ్ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారులను గుర్తించాలి



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన మిలియన్ మార్చ్ సంఘటన మార్చి 10 నాటికి 15 ఏళ్లు పూర్తయ్యాయని, కానీ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వాలు గుర్తించడం లేదని మలిదశ ఉద్యమకారుడు గోపగాని మారయ్య గౌడ్ విచారం వ్యక్తం చేశారు. గురువారం ఆయన ఒక ప్రకటన చేస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల గుండెల్లో జ్వాలలు రగిలించిన ఘట్టం మిలియన్ మార్చ్ అని,ఆనాటి రోజులను గుర్తు చేసుకుని తెలంగాణ ఉద్యమ సారధి కెసిఆర్ సారధ్యంలో నాటి నాయకులు నేటి మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నాయకత్వంలో వారు పిలుపు ఇవ్వడంతో లక్షల మంది తెలంగాణ ఉద్యమకారులు సాగర తీరానికి తరలివచ్చి మిలియన్ మార్చ్ సంఘటన చరిత్ర సృష్టించిందన్నారు. నాటి పాలకుల నిర్బంధాలు అరెస్టులు అడ్డంకుల కు వెనక్కి తగ్గకుండా తెలంగాణ కోసం పోరాడిన వారు నిజమైన తెలంగాణ ఉద్యమకారులని పేర్కొన్నారు.ఆ పోరాటంలో నేరేడుచర్ల మండలం నుండి తాను ఒక భాగస్వామి నై తనతో పాటు మండల పరిధిలోని ఎంతోమంది తెలంగాణ మలిదశ ఉద్యమకారులు తెలంగాణ స్వరాష్టం కోసం ఎన్నో త్యాగాలకు, అరెస్టులకు గురయ్యారన్నారు. కానీ స్వరాష్ట్రం సాధించుకున్న తర్వాత వారికి కనీస గౌరవం కానీ ఉపాధి అవకాశాలను ఈ ప్రభుత్వాలు కల్పించలేదన్నారు. నేడు వారి పరిస్థితి రోజు వారి కూలీలుగా కుటుంబ భారమై దీనస్థితిలో జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు.కొందరి ఆరోగ్య పరిస్థితి అత్యంత దీనంగా తయారయిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో వారు చేసిన త్యాగాలను గుర్తించి ఇంతవరకు సహాయం అందించకపోవడం బాధాకరమని వాపోయారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత షాపుల యజమానులదే



**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాల మండలం నేరేడ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మటన్ , చికెన్ యాజమానులతోటి సమావేశం నిర్వహించి షాపు ల వద్ద వ్యర్థ పదార్థములను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రశీగా ఉంచాలని, ప్లాస్టిక్ కవర్ లను నిషేధించాలని దుకాణదారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాల వెంకటేశం, ఉప సర్పంచ్ మిర్యాల మహేందర్,కిరాణం ,మటన్ ,చికెన్ షాప్ ల యజమానులు, పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దకాపర్తి సర్పంచ్ జన్మదిన వేడుకలు



**చిట్యాల, మేజర్ న్యూస్:** పెద్ద కాపర్తి గ్రామ సర్పంచ్ కాటశీ వెంకటేశం జన్మదినశీ సందర్భంగా గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆయనకు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ కాటం వెంకటేశం నిండు నూరు యేండ్లు ప్రాజా సేవలో ఉండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్న కాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్, బొంగోని చెరువు సర్పంచ్ కట్ట ఆశయ ,కనకదుర్గా దేవి గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు, నాయకులు కుర్రు యాదయ్య, సాగర్ల నాగరాజు, అరగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి



**మాడ్గులపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోనిపాములపహాడ్ గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి. సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ యాదవ్ అన్నారు.పాములపాడు గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు గ్రామపంచాయతీ అకౌంట్ లో పడినప్పటికీ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా పాలకవర్గం ఇబ్బందులు పెట్టడం సర్ ఎందుకు కాదన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా గురువారం కార్మికులు విధుల బహిష్కరణ చేయడం జరిగిందన్నారు వేతనాలు ఇస్తేనే విధులు నిర్వహిస్తాం అనిచెప్పటంజరిగిందని,పంచాయతీ కార్యదర్శి ,మండల ఎంపీఓ చొరవ తీసుకొని కార్మికుల వేతనాలు అందించాలని కోరారు. కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని , సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెకు పోవటానికి సైతం వెనకాడమ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గ్రామపంచాయతీ కార్మికులు సుధాకర్ రెడ్డి సిఐటియు మండల నాయకులు కలగొని బాలయ్య మార్త చిరంజీవి నరేష్ జానయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిమ్మయ్య సాగర్ మృతి బాధాకరం



**చింతపల్లి,మేజర్ న్యూస్:** మేస్త్రిసిమ్మయ్య మృతి బాధాకరమని గోడకొండ్ల శ్రీ వెంకటేశ్వర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్య క్షుడు గ్యార. యాదయ్య,, జిల్లా నాయకులు మద్దెల. కృష్ణ అన్నారు. సిమ్మయ్య గత 30సంవత్సరాలనుంచి మేస్త్రిగాగోడకొండ్ల గ్రామం లో పనిచేస్తున్నారు. ఆయన అకాల మర ణం పట్ల శ్రీ వెంకటేశ్వర భవన నిర్మాణ కార్మికసంఘంసభ్యులు సంతాపం ప్రకటించారు. ఈ అంతిమయాత్రలో గ్రామ సర్పంచ్ కాశగొని.వెంకటయ్య, మాజీ ఎంపీపీ కొం డూరు .భవాని పవన్ కుమార్,, గోడకొండ్ల శ్రీ వెంకటేశ్వర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గ్యార. యాదయ్య, ఉపాధ్యక్షుడు ఎదుల .బాలయ్య , జనరల్ సెక్రటరీ దేశిడి. నరసింహ , ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరమల్ల. యాదయ్య , అదనపు కార్యదర్శి దోటి .మహేష్ , ప్రచార కార్యదర్శి జిట్టా రవి , కోశాధికారి కొడుదూటి.శేఖర్ , రంగారెడ్డి జిల్లా మాల్ మార్కెట్ కు చెందిన అధ్యక్షుడు బాలరాజ్ , మేస్త్రి షేక్ . జాంగిర్ ,తాపీ మేస్త్రీలు, ప్లంబర్లు , సెం ట్రింగ్ , టైల్స్ కార్మికులు, మిల్లర్స్ అసోసియేషన్, పెయింటింగ్ అసోసియే ్షన్ , సిమ్మయ్య కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు ఉన్నారు. సిమ్మయ్యకు భార్య , ముగ్గురు కూతుర్లు. వారి కూతుర్ల ఏడుపు పలువురిని కంటతడి పెట్టించింది. రెండు కిలోమీటర్ల పొడవు అంతిమయాత్ర సాగింది. కుమారులు లేకపోవడంతో చిన్న కూతురు పాడే ముందు నడిచింది. కుటుంబ సభ్యులను ఆదుకోవాలని శ్రీ వెంకటేశ్వర భవన నిర్మాణ కార్మిక సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి కార్యక్రమం ప్రజల సహకారంతో నిర్వహించినట్లు సంగం సభ్యులు తెలిపారు.

## కేటీఆర్ ను కలిసిన బొక్క జైపాల్ రెడ్డి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను హైదరాబాద్ లో బీబీనగర్ మండల మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజలు వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీను సద్వినియోగం చేసుకోవాలి



**దేవరకొండ, మేజర్ న్యూస్:**దేవరకొండ మండల తాటి కోల్ గ్రామంలో దాన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చలమల విజయ్ పాల్గొన్నారు బ్యాంకు అధికారులు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ బ్యాంక్ ఖాతాలు ఉన్నవారికి భీమా ఇన్సూరెన్స్ పాలసీ గురించి గ్రామంలో యూనియన్ బ్యాంక్, సిఎస్పి, సిఎఫ్ఎల్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు.అనంతరం గ్రామ సర్పంచ్ చలమల విజయ్ మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాలు ఉన్నవారు ప్రతి ఒక్కరు వృద్ధులు వికలాంగులకు మేలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పెన్షన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పాలసీలు గురించి గ్రామ ప్రజలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలకే 2 లక్షల రూపాయల ప్రమాద భీమా లభిస్తుందని ఈ పథకం 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే మీ తరువాత మీ కుటుంబ సబ్యులకు భీమా సొమ్ము లభిస్తుందని తెలిపారు. గ్రామ ప్రజలందరూ వ్యక్తిగత ప్రమాద బీమా సద్వినియోగం చేసుకోవాలని ప్రజల్ని కోరారు ఈ కార్యక్రమం లో దాన్ ఫౌండేషన్ నేరేడుగొమ్ము సిఎఫ్ఎల్ కోఆర్డినేటర్ రాపర్తి వినయ్ కుమార్, అసోసియేట్ లక్ష్మణ్, యూనియన్ బ్యాంక్ సిఎస్పి శ్రీశైలం, పాల్గొన్నారు.

## నారాయణ రెడ్డి మృతి పట్ల నివాళులు



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్ :** గుర్రంపోడ్ మండలం పోచంపల్లి గ్రామనికి చెందిన ఇంద్రకంటి నారాయణ రెడ్డి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న పోచంపల్లికి చేరుకుని నారాయణ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించారు. పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్పంచ్ గుండెబోయిన కళావతి సత్యనారాయణ ద్వారా సమాచారం అందుకున్న పాండన్న, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుమారుడు ఇంద్రకంటి ప్రభాకర్ రెడ్డిని కలిసి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో తేలుకుంట్ల కూర్మాల్ రెడ్డి, బొంగరాల నరేష్, పూల సైదులు, వెన్న భూపాల్ రెడ్డి, దూదిపాళ్ళ నారా యణ రెడ్డి, వెన్న మాధవ రెడ్డి, గోవు సత్యనారాయణ రెడ్డి, మర్రిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, నారాయణ యాదగిరి, కర్నాటి వినోద్ రెడ్డి, పున్ రెడ్డి వెంకటరెడ్డి, పున్ రెడ్డి రవీందర్ రెడ్డి, కర్నాటి మల్లారెడ్డి, కర్నాటి జాన్ రెడ్డి, పున్ రెడ్డి భార్గవ్ రెడ్డి, అలుగుబెల్లి ఆదిరెడ్డి, పోచంపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్:**సూర్యాపేట మండలంలోని టేకుమట్ల ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తమ పాత్రలలో అలరించారు. ప్రధాన ఉపాధ్యాయురాలుగా శ్రీవల్లి,కలెక్టర్గా అశ్వంత్,డిఈవో గా ఈశ్వర్, ఏంఈ ఓ గా రిత్విక్, టీచర్సగా ప్రణతి, గౌతమ్ నందకిశోర్ బాధ్యతలు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగమణి ,ఉపాధ్యాయులు అప్ప రుణ్ణిషా,కేశవరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రేణుక, ఉమ విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా తిరుపతమ్మ- అంకమ్మ తల్లుల పండుగ

### భారీ ఎత్తున మహిళల బోనాల సమర్పణ



**చింతలపాలెం, మేజర్ న్యూస్:**సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి, అంకమ్మ తల్లి 16 రోజుల పండుగ కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.పండుగలో భాగంగా గురువారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.సంప్రదాయ బద్ధంగా అలంకరించిన బోనాలను మహిళలు తలపై మోసుకుని ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.డప్పులు, మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాలతో మండల కేంద్రం అంతా భక్తి వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పండుగ కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహి స్తున్నారు.పండుగలో భాగంగా రాబోయేరోజుల్లో పూజలు,సాంస్కృతిక కార్యక్ర మాలు, ప్రత్యేక ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కర్ల రాజేష్ కేసులో న్యాయం కోసం హుజూర్నగర్లో సీఎం కాన్వాయ్‌ను అడ్డుకుంటాం



**కోదాడ, మేజర్ న్యూస్:** పోలీసు చిత్రహింసలతో చనిపోయిన కోదాడ పట్టణానికి చెందిన దళిత బిడ్డ కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం చేసిన తర్వాతనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 14న హుజూర్ నగర్ పర్యటనకు రావాలని, లేనిచో ముఖ్యమంత్రి కాన్వాయ్ ని అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. దళిత బిడ్డ కర్ల రాజేష్‌ను చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో పోలీసులు హింసించి చంపిన ఘటనకు నాలుగు నెలలు గడిచాయి అని, ఆ రక్తపు మరకలు ఇంకా ఆరలే దు అని, ఆ కుటుంబం కన్నీళ్లు ఇంకా ఆగలేదు అని అన్నారు. చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో జరిగిన ఈ దారుణానికి కారణమైన అధికారులను కేవలం సస్పెన్షన్లతో, ప్రమోషన్లతో కాపాడటం, దేనికి సంకేతం అని ప్రశ్నించారు. వారిని వెంటనే సర్వీస్ నుండి తొలగించి, హత్య కేసులు నమోదు చేసి జైలుకు పంపడంలో మీ ప్రభుత్వం ఎందుకు వెనుకడుగు వేస్తోంది అని ప్రశ్నించారు. నాపై వ్యక్తిగత రాజకీయ కక్షతో దళిత బిడ్డ హత్య వెనుక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ప్రమేయం ఉందని సాక్షాత్తు మందకృష్ణ మాదిగ ఆధారాలతో ఆరోపణలు చేస్తున్నా, ప్రభుత్వం ఎందుకు మౌనం పాటిస్తుందో చెప్పాలన్నారు. లేనిచో మీ పర్యటనను అడ్డుకుంటామని ముఖ్యమంత్రి కి బహిరంగ లేక రాసినట్లు తెలిపారు.

## యాదాద్రిలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు ఘన స్వాగతం



**రాజపేట,మేజర్ న్యూస్:** తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన శివ ప్రతాప్ శుక్ల గురువారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ గవర్నర్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.అలాగే నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు గుంటిపల్లి సత్యం, జిల్లా కౌన్సిల్ మెంబెర్ చంద్రమౌళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక పనుల ఆకస్మిక తనిఖీ

**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** మిర్యాలగూడ పురపాలక సంఘం పరిధిలోజరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, అమృత్ నీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను గురువారం పురపాలక శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ భాస్కర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజులకార్యక్రమం లో భాగంగాఆయనప్రజారోగ్య శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ కందుకూరు వెంకటేశ్వర్లుతో కలిసి పట్టణంలో ఆకస్మికంగా పర్యటించారు.తాళ్లగడ్డ ఇందిరమ్మ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న భూగర్భ డ్రైనేజ్ వ్యర్థపూ నీటి శుద్ధి ప్లాంట్ -1 , రాంనగర్ బంధం డంపింగ్ యార్డ్ సమీపంలో ని భూగర్భ డ్రైనేజీ వ్యర్థపు నీటి శుద్ధి ప్లాంట్ 2 పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం నాణ్యత ప్రమాణాలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మాణంలో ఉన్న ఉపరితల నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యత లోపాలు లేకుండా ఎప్పటికప్పుడు స్థానిక అధికారులు నిర్మాణ పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజారోగ్య శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ కందుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాధ్యమైనంత తొందరగా భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేసి ఇళ్లకు కనెక్షన్లు ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాళ్లగడ్డ వద్ద అదనంగా మరో శుద్ధి ప్లాంటును నిర్మాణం చేపడతామన్నారు.ఈకార్యక్రమంలో మునిసిపల్ డిఇఇ కె.వెంకన్న, ఎఇఇలు నవీన్, అంజలి, ప్రజారోగ్య శాఖ ఏఈ సాయితేజలున్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత



**మాడ్గులపల్లి, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తించి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపడు తున్న పారిశుద్ధ్య పనులకు ప్రజలు సహకరించాలని తోపుచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి పూసపాటి నరేష్ అన్నారు.గురువారంమాడ్గుల పల్లి మండలం తోపుచర్లగ్రామ పంచాయతీలో ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగాగ్రామం లోని చికెన్ షాపులు,కిరాణాదుకాణదా రులు,హోటల్ యజమానులతో పాటు గ్రామప్రజలతోపర్యావరణ,పరిరక్షణపారిశుధ్యనిర్మూలనపైఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాటాడుతూ చికెన్ షాప్ యజమానులు వ్యర్థాలను మిగిలిపోయిన చికెన్ ముక్క లను కుక్కలకు వేయటం వల్లఅవిమాంసా హార జీవులుగా చలామణి అవుతూ గ్రామ ప్రజలపై చిన్నారులపై దాడి చేసేప్రభావంఉందన్నారు.కుక్కకాటు తో రాబీస్ వ్యాధిసోకేప్రమాదం ఉన్నందున చికెన్ వ్యర్థాలను జాగ్రత్తగా డస్ట్ బిన్ లో వేసిజనావ సాలకుదూరంగాపడవేయాలని కోరారు .దుకాణదారులు హోటల్ యజమానులు నిషేధిత ప్లాస్టిక్ కవర్లకు బదులు జనపనార సంచు లను వినియోగించే ప్రయత్నం చేసి పర్యావరణపరిరక్షణకుపాటుపడాలన్నారు. గ్రామ ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచా యతీ ట్రాక్టర్ లో మాత్రమే వేసి పారిశుద్ధ్య పనులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామపం చాయతీ సర్పంచ్ నన్నేబోయిన పార్వతమ్మ, మల్టీ పర్పస్ వర్కర్లు బొమ్మపాలెం. వెంకటయ్య, వల్లపుదాస్. అజయ్ కుమార్,ం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు అందజేత



బీబీనగర్,మేజర్ న్యూస్: పదవ తరగతి ప్రారంభమయ్యే నేపథ్యంలో మండలం లోని రాఘవాపురం గ్రామ సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధుల ద్వారా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.విద్యార్థులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల జీవితంలో కీలకమైన దశ అని,ఇది భవిష్యత్‌కు పునాది అన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళికబద్ధంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.పరీక్షల సమయంలో అధైర్య పడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని,ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు తోర్పునూరి రవి,గ్రామ శాఖ అధ్యక్షులు మేకల కుమార స్వామి,మాజీ సర్పంచ్ రక్తని కృష్ణ మాజీ ఉప్పసర్పంచ్ అంబటి చంద్రయ్య,నాయకులు రక్తని మల్లేష్ తిరుపెల్లి ఎల్లేష్,రక్తన్ని జంగయ్య, ఉపాధ్యక్షులు గోలనుకొండ ప్రసాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కి యాదగిరి,అంబటి గణేష్,మంద మదు, సిద్ధగోని వెంకటేష్, రక్తాన్ని రమేష్, అంబటి మహేష్,గోలనుకొండ నవీన్,న్యాలపట్ల అఖిల్, రక్తన్ని మధు, మహేష్,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## విబిజి రాంజీ బిల్లురద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని కొనసా గించాలి



**వేములపల్లి, మేజర్ న్యూస్:** ఉపాధి కూలీల శ్రమనుదోపిడీ చేస్తున్న వి బి జి రాంజీ బిల్లును రద్దు చేసి గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గురువారం వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో జరుగు తున్న ఉపాధి హామీ పనుల ను ఆయనపరిశీలించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ. చేసిన పనులకు వారం వారం వేతనాలు చెల్లించాలని చట్టంలో ఉన్నప్పటికీగత నాలుగు వారాలుగా పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు అందలేదన్నారు. పని ప్రదేశాలలో భూమి గట్టిగా ఉండటం వల్ల కూలి గిట్టుబాటు కావట్లేదని ,ఉపాధి కార్మికుల పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని చట్టం లేకుండా చేసే దురుద్దే శాన్ని తిప్పి కొట్టాలని కూలీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.జాతీయ ఉపాధి హామీ చట్టంలో కార్మికుల సంక్షేమం కోసం ఉన్నటువంటి సౌకర్యాలను ఈ వీబీజీ రాం జి చట్టంలో పూర్తిగా తొలగించి కార్మికులకు నష్టం చేస్తుందన్నారు .గతంలో కేంద్ర ప్రభుత్వం 90శాతం నిధులు కేటాయించిందని కొత్తగాబిజెపి చేసిన చట్టంలో 90శాతం నిధులు నుండి 60శాతం కుదించిందని.మిగతా 40శాతం నిధులు రాష్ట్రాలు భరించాలని చెప్పి ఉపాధి కల్పించే బాధ్యత నుండి క్రమంగా బీజేపీ ప్రభుత్వం తప్పుకుంటుందన్నారు. పది ఏళ్లు గా ఉపాది కూలీలకు బడ్జెట్ లో కోతలువిధించు కుంటూ లక్షల కోట్ల రూపాయలు దేశలోని బడా కార్పొరేట్ సంస్థలకి రాయితి ఇస్తు ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడంఅన్యాయమన్నారు. సంవత్సరానికి 125 రోజులు పని కల్పిస్తున్నామని ప్రజల్ని మోసం చేస్తూ 95 వేల కోట్లతో 42 కోట్ల మంది ఉపాధి కార్మికులకు ప్రభుత్వం ఏ విధంగా 125 రోజులు పని కనిపిస్తుందని ఆయన ప్రశ్నించారు.125 రోజులు పనికి కల్పించాలంటే 3,50, లక్షల కోట్ల రూపాయల నిధులు అవసరం ఉంటుందని కానీ కేంద్ర ప్రభుత్వం 95 వేల కోట్లు మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించిందని తెలియజేశారు గతంలో సంవత్సరంలో ఎప్పుడైనా వంద రోజులు పని చేసుకునే అవకాశం కూలీలకు ఉండేది. ఈసారిఅధికారికంగానే 60రోజులపాటు ఉపాది హామీ పనులు బంద్ చేయాలని చట్టంలో పేర్కొందని,గతంలో లో కార్మికుల సంక్షేమం కోసం పని ప్రదేశాలలో నీడకొసం టెంటు, త్రాగునీరు, మెడికల్ కిట్లు, మూడు కిలోమీటర్ల పై దూరంలో పనులు చేస్తే ట్రాన్స్ పోర్ట్ చార్జీలు, పనిముట్లు తదితర సౌకర్యాలు ఉండేవని ఈ కొత్త చట్టంలో ఈ సౌకర్యాలని తొలగించిందని తెలిపారు .రాంజీ చట్టాన్ని రద్దు చేసే వరకు కార్మికులంతా కలిసి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లా అధికార యంత్రం వెంటనే పెండింగ్ లో ఉన్న కూలీ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య ,సహాయ కార్యదర్శి సుకన్య, శెట్టిపాలెం గ్రామ అధ్యక్షురాలు బంటు లావణ్య, కార్యదర్శి నక్క భవాని, ఉపాధ్యక్షులు బంటు నీలమ్మ ,సహయ కార్యదర్శి నక్క సైదమ్మ, సంఘ నాయకులు బంధారి లింగమ్మ ,వీరమ్మ ,ఆమ్రాణి, మంగమ్మ ,ఆంధారి సైదమ్మ, బంటు నాగమణి ,నక్క వీరమ్మ తదితగులు పాల్గొన్నారు.

## అర్హులు దరఖాస్తు చేసుకోవాలి



సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్: కొత్త రేషన్ దుకాణాల డీలర్ల కోసం అర్హులైన స్థానికులు దరఖాస్తు చేసుకోవాలి అని ఆర్డీవో ఆర్ వేణు మాధవరావు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ఆర్టీవో కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేటలో 9 మండలాల్లో ఆత్మకూర్ ఎస్ మండలం లో(2) గట్టికల్లు, శెట్టిగూడెం గ్రామం, చివ్వేంల మండలంలో(2) చందుపట్ల గ్రామం, వాల్య తండా, జాజిరెడ్డిగూడెం మండలంలో(1) కొమ్మాల గ్రామం, మోతే మండలంలో(2) నరసింహపురం తుమ్మ గూడెం గ్రామం, నాగారం మండలంలో(1) వర్ధమానుకోట గ్రామం, నూతనకల్ మండలంలో(1) ఎడవెల్లి గ్రామం, సూర్యాపేట మండలంలో (3)ఇమ్మంపేట గ్రామం, సూర్యాపేట పట్టణం, తాళ్లకాంపాడు గ్రామం, తిరుమలగిరి మండలంలో (2)మాలిపురం, తిరుమలగిరి గ్రామం, తుంగతుర్తి మండలం లో(1) రావులపల్లి గ్రామలలో డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.ఖాళీగా ఉన్న 15 కొత్త రేషన్ దుకాణాలకు రేషన్ డీలర్లు ఈనెల16 నుండి ఏప్రిల్ 14 వరకు పదవ తరగతి పాస్ అయి, తమకుల ధ్రువీకరణ సర్టిఫికెట్, 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు లోపు ఉన్నవాళ్లందరూ అప్లై చేసుకోవాలని తెలిపారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన కోదాడ పిఎం శ్రీ బాలుర పాఠశాల విద్యార్థులు



**కోదాడ, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష మరియు తెలంగాణ రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం సంయుక్త సారథ్యంలో నిర్వహించిన తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ కార్యక్రమాల్లో అంతర్జాతీయ విషయాల పట్ల అవగాహనతో మాట్లాడి ప్రతిభ కనబరిచి న విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్ విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపిక జరిగిన విద్యార్థులు అనహా ఫాతిమా ఎనిమిదవ తరగతి, పి .హర్ష కుమార్ 9వ తరగతి, మార్గదర్శకం చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కె .రవి, కె. కరుణ లను మెమొంటో, సర్టిఫికెట్, పుష్పగుచ్ఛం లతో అభినందించి నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు నిర్వహించడం వలన విద్యార్థులలో అంతర్జాతీయ విషయాల పట్ల అవగాహన ఏర్పడుతుందని తెలిపినారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలో రాణించాలని కోరినారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ పాల్గొన్నారు.

## వార్డు లో ప్రతి సమస్యను పరిష్కరిస్తాం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** 20వార్డు జమ్మిగడ్డలో ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరిస్తామని కౌన్సిలర్ చెంచాల మణిలత శ్రీనివాస్ అన్నారు. జమ్మిగడ్డలో గత ఐదు సంవత్సరాల నుండి హెల్తీ పై హాస్పటల్ నుండి గురూజీ ఇంటి వరకు కరెంటుతో అవస్థలు పడుతున్న విషయాన్ని వార్డు సభ్యులు మా దృష్టికి తీసుకురావడంతో వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి త్రీఫేస్ లైన్ వైర్లను వేయించడం జరిగిందని అన్నారు. వార్డు లో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని వారన్నారు.

# రబీలో రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

## కొనుగోలు సాఫీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**భువనగిరి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ః**జిల్లాలో రబి లో సుమారు 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగాఉందని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా అధికారులు సమన్వయం తో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం మినీ మీటింగ్ హాల్ లో సివిల్ సప్లైమేనేజర్, సివిల్ సప్లై అధికారులు, అగ్రికల్చర్,కో–ఆపరేటివ్, మెప్మా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు లక్షల యాభై వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని అన్నారు.జిల్లాలో 330 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్రాల్లో గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, మాయిచ్చర్ మిషన్లు, ప్యాడి క్లీనర్, తూకం పరికరాల వంటి అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. గన్ని బ్యాగుల కొరత, రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు ధాన్యం తరలించిన వెంటనే దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవికాలం నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు,టెంట్లు, కుండల్లో చల్లటి మంచినీరు, నీడ ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలన్నారు.ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వివరాలను ట్రక్ షీట్ లో నమోదు చేసి రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు నిర్వహించాలని ఆయ న అధికారులకు సూచించారు. తదుపరి ఖరీఫ్ 2025–26 సీఎంఆర్ బియ్యం డెలివరీ పూర్తి చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,సివిల్ సప్లై డిఎం హరికృష్ణ, సివిల్ సప్లై రోజారాణి , వ్యవసాయ అధికారి రమణారెడ్డి, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి

## ప్రభుత్వ విప్ ఐలయ్య కు వినతిపత్రం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**యాదాద్రి భువనగిరి జిల్లాలోని పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి, ఆదుకోవాలని లిప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఇండ్ల సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించి, ఇందిరమ్మ గృహ పథకంలో ప్రాధాన్యత కల్పించి అన్ని విధాలుగా ఆదుకుంటారని అన్నారు. వారితోపాటు యాదగిరిగుట్ట టీజేఏ మండల అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత హుక్కా అమ్మకాలపై పోలీసుల ఉక్కుపాదం


**- రూ.15 వేల విలువైన నిషేధిత హుక్కా ఫ్లేవర్ ప్యాకెట్లు, హుక్కా వెపర్ స్వాధీనం**

**- వస్త్ర దుకాణాల్లో అమ్మకాలు చేస్తున్న వ్యాపారులపై మూడు కేసు నమోదు**

**ప్రజల ఆరోగ్యాలను హరించే వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ**

**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్ః** సూర్యాపేట పట్టణంలో మెయిన్ రోడ్ నందు గల ఆర్.వి ఫ్యాషన్స్, ఎక్స్ట్రీమ్ ఫ్యాషన్స్ వస్త్ర దుకాణాల నందు హుక్కా అమ్మ కాలు నిర్వహిస్తున్నారు అనే పక్క సమాచారంపై పట్టణ పోలీసులు తనిఖీలు నిర్వహించగా 15వేల రూపాయల విలువైన నిషేధిత హుక్కా ప్యాకెట్లు, హుక్కా వేపర్లు దొరకటం జరిగింది అని ఎస్పి నరసింహతెలిపినారు. దీనికి సంభందించి ముగ్గ్ రిపై కేసు నమోదు చేయడం జరిగింది అని అన్నారు. నిషే ధిత హుక్కా వెపర్ సేవించడం వల్ల క్యాన్సర్ కు సంబంధించిన వ్యాధులు వస్తాయి, ప్రజల ఆరోగ్యాలను హరించే ఇలాంటి వ్యాపారాలు చేస్తే కఠిన చర్య లు తీసుకుంటామని ఎస్పి నరసింహ వాచ్చరించారు, దీనిని సేవిం చ డంవల్ల ఆరోగ్యాలు నాశనం అవుతాయని అన్నారు.యువత ఇలాంటి (ఎలాంటి) చెడు అలవాట్లకు లోనుకావొద్దుఅని తెలిపారు. ఇలాంటి అమ్మకాలకు సంబంధిం చిన సమాచారం జిల్లా పోలీసు వారికి తెలియజేయాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ కోరారు.



# శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం టెండర్ల వేలం ప్రకటన



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వివిధ హెచ్1 వేలంలో కోడెల సేకరణ హక్కు రూ"14,05,555/–, వడి బియ్యం సేకరణ హక్కు రూ,18,55,555/–, వాహనములకు బొట్టు పెట్టు హక్కు రూ,11,00,666/– ఇత్తడి గంటలుసేకరణ హక్కు రూ. 1–51–111/– 5 లాకర్లు నిర్వహించుకుని హక్కు రూ, 5,10–0000/– ద్వార మొత్తం రూపాయలు"50–22887/– ఉంది. ఇవే టెండర్లను గత సంవత్సరం తో పోల్చి చూడగా గత ప్రస్తుత సంవత్సరం రూ,13,2,888/– అధికంగా వచ్చాయని గురువారం జరిగిన టెండర్ల ప్రకటనలలో దేవాదాయ పరిశీలకు రాలు సుమతి పత్రికా ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సాల్వాది మోహన్ బాబు పాల్గొన్నారు.

# మెగా సర్జికల్ అండ్ మెడికల్ క్యాంపు



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలో అత్యాధునిక హంగుల తో కార్పోరేట్ స్థాయిలో గ్రామీణులకు అందుబాటులో లౌక్య శ్రీ హాస్పిటల్ ప్రారంభించారు. గతంలో ఏ చిన్న సమస్య వచ్చినా చిన్న పిల్లలకు దగ్గు లేసినా హైదరాబాద్ వెళ్లి ఉదయం టోకెన్ తీసుకొని, లైన్లో నిలబడి, డబ్బులు ఖర్చు పెట్టి సాయంత్రం ఇంటికి వచ్చేవాళ్ళు. కాలము డబ్బులు వృధా అయ్యేవి. డాక్టర్ టి .రాజేష్, డాక్టర్ టి. లౌక్య, గ్రామంలో ఉన్న అభిమానంతో వారు చిన్న పిల్లలతో పాటు ,డెలివరీ ఆపరేషన్ల వరకు, ప్రతి ఒక్కటి అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారు. అనుభవమైన డాక్టర్ల చే గోడకొండ్ల గ్రామ ప్రజల ఆదరణతో ఈ హాస్పిటల్ నడుపుతున్నట్లు డాక్టర్. లౌక్య ,డాక్టర్ .రాజేష్ తెలిపారు. ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా 10 వ తేదీ మార్చి నుండి 20 వ తేదీ మే వరకు మెగా సర్జికల్ అండ్ మెగా క్యాంపు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కేవలం 14,999కే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మార్కెటింగ్ టీం గ్యార.ఓంకార్ ,హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు..

# మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసిన బొక్క జైపాల్ రెడ్డి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని రైతుబంధు మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు.అదేవిధంగా హైదరాబాదులో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించిపుష్పగుచ్చం అందజేశారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలి



**చింతలపాలెం, మేజర్ న్యూస్:** విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని చింతలపాలెం ఎస్సై ఎన్. సందీప్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో నిర్వహిస్తున్న 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా గురువారం చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై ఎన్. సందీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు సాగాలని తెలిపారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా చదివి పరీక్షలను విజయవంతంగా రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.అలాగే సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులకు ఇవ్వకూడదని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు తల్లిదండ్రులు మరియు సమాజంలోని ఇతరులకు కూడా చైతన్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన హై స్కూల్ మార్నింగ్ వాకర్స్



వలిగొండ, మేజర్ న్యూస్ః పట్టణ కేంద్రానికి చెందిన హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ వారి అన్న బచ్చు రమేష్ గుప్తా స్వాతి దంపతుల కుమార్తె వాసవి, మధు కుమార్ గుప్తా,ల వివాహం దేవిశ్రీ గార్డెన్లో జరిగింది ఈ వివాహ వేడుకలకు హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐటిపాముల రవీంద్ర, పోలేపాక బిక్షపతి, నాగేల్లి వలి, పబ్బు స్వామి గౌడ్, ఎడవల్లి అనిల్ కుమార్, మైసొల్ల శ్రీకాంత్, బుంగపట్ల శ్రీనివాస్, బాలగోని మధు, డాక్టర్ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.